క్లుప్తంగా

అర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి



మద్నూర్: అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని బీఎల్పీ నాయకుడు కర్యావర్ నాగేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం బీఎల్ఎఫ్, బీల్టీయూ, బీఎల్పీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పోడు భూములను అర్హులకు వెంటనే పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయన్న, శాంతబాయి, హన్మంత్, సంజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సంఘాలు బలోపేతానికి కృషి



సదాశివనగర్: గ్రామ సంఘాల బలోపేతానికి సభ్యులు కృషి చేయాలని ఏపీఎం రాజిరెడ్డి సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వీవోఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డు ఆధ్వర్యంలో చేపడుతున్న పనులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కుంట రజిత, నాబార్డు ఏజీఎం నగేశ్, సీసీలు రాములు, ఆంజనేయులు, నరేందర్రెడ్డి, కృష్ణాంజలి, లింగం తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

బాన్సువాడ టౌన్: అంబేడ్కర్ చౌరస్తా వద్ద సెవన్ హిల్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్రెడ్డి గురువారం ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు చాల ఉపయోగడతాయని ఆయన పేర్కొన్నారు.

సమావేశం నిర్వహణకు ఎంపీపీ అనర్హురాలు

- వైస్ ఎంపీపీ నర్సింలు ఆరోపణ

ఎల్లారెడ్డి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తన అధ్యక్షతన నిర్వహించేందుకు ఎంపీపీ మాధవి అనర్హురాలని వైస్ ఎంపీపీ నర్సింలు ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 60 నుంచి 90 రోజులలోపు నిర్వహించాల్సి ఉన్నా పట్టించుకోలేదన్నారు. ఈవిషయమై కలెక్టర్, అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈవోలకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

కామారెడ్డి రూరల్: చిరుధాన్యాల వల్ల ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం అని కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్లోని అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంచాల శ్రీనివాస్, రమేశ్, శంకర్, కె.బాలకృష్ణ, తల్లులు అపర్ణ,పుష్ప,నర్సవ్వ, మణెమ్మ, లావణ్య,భవిత ఏఎన్ఎంలు కవిత, ఆసియా, అంగన్వాడీ టీచర్ ఉమా రాణి, హెల్పర్ లక్ష్మి పాల్గొన్నారు.

దైవ నామస్మరణతో మనశ్శాంతి

మాచారెడ్డి: దైవ నామస్మరణతో మనశ్శాంతి కలుగుతుందని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. గురువారం మండలంలోని భవానీపేట గ్రామంలో రేణుకా ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మిన్కూరి రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలచంద్రం, సర్పంచ్ రాజు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక



ఎల్లారెడ్డి: పట్టణానికి చెందిన పద్మ సాయిశ్రీ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికై నట్లు స్థానికులు తెలిపారు. గురువారం ఫలితాలు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా ఆమెకు న్యాయవాదులు పండరి, శ్రీకాంత్, స్థానికులు అభినందనలు తెలిపారు.

మహనీయుల స్ఫూర్తితో పోరాటాలు చేయాలి

బాన్సువాడ రూరల్/కామారెడ్డి రూరల్: స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులు భగత్సింగ్, రాజ్గురు, సుఖ్దేవ్ల వర్ధంతి సందర్భంగా సోమేశ్వర్ ప్రాథమిక పాఠశాలలో వారి చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఉపాధ్యాయుడు సంతోష్ మాట్లాడుతూ వారి పోరాటాల స్ఫూర్తిగా ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ గ్రామంలో పలువురు భగత్సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నిస్వార్థ సేవలతోనే గుర్తింపు

- ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన సర్పంచ్లకు సన్మానం
- జిల్లా స్థాయిలో ఎంపికైన పంచాయతీలకు 25న అవార్డులు అందజేయనున్న కలెక్టర్



సదాశివనగర్లో..



గాంధారిలో..



కామారెడ్డిలో సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు

కామారెడ్డి రూరల్: నిస్వార్థంగా ప్రజలకు ఉత్తమ సేవలందిస్తేనే తగిన గుర్తింపు లభిస్తుందని కామారెడ్డి ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు అన్నారు. గురువారం కామారెడ్డి మండలంలోని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికై న 14 మంది సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్, జెడ్పీటీసీ చిదుర రమాదేవి, సొసైటీ వైస్ చైర్మన్ శంకర్ గౌడ్, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీవో మలహరి పాల్గొన్నారు.

బీబీపేట: జాతీయ పంచాయతీ అవార్డులకు మండలంలో ఎంపికై న తొమ్మిది గ్రామాలకు చెందిన సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యదర్శులకు జెడ్పీ వైస్ చైర్మెన్ ప్రేమ్కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి అవార్డులు అందజేసి అనంతరం వారిని సన్మానించారు. పారిశుద్యం, వైద్యం, చిన్న పిల్లలకు పౌష్టికాహారం, తాగునీరు, మహిళాల చేయూత తదితర అంశాల్లో అవార్డులు దక్కాయి. జిల్లా స్థాయిలో 526 గ్రామాలకు గానూ మల్కాపూర్ గ్రామ పంచాయతీ ఎంపికైందని ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధారి: గాంధారి గ్రామ పంచాయతీకి ఆరు ఉత్తమ అవార్డులు వచ్చినట్లు ఎంపీవో రాజ్కిరణ్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా గండివేట్ తండాకు నాలుగు, నేరల్, నాగ్లూర్ పంచాయితీలకు మూడు అవార్డులు రాగా ఆయా పంచాయతీ సర్పంచ్లకు ఎంపీపీ రాధాబలరామ్ అవార్డులు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: జాతీయ పంచాయతీ అవార్డులకు మండలంలో ఎంపికై న 19 గ్రామాలకు చెందిన సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులకు, కార్యదర్శులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజ్దాస్, జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్రెడ్డి, ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెద్దకొడప్గల్: మండలంలో ఉత్తమ పంచాయతీలుగా ఎన్నిక పెద్దకొడప్గల్, వడ్లం, కాస్లాబాద్కు చెందిన సర్పంచ్లను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో సూర్యకాంత్, సొసైటి చైర్మన్ హన్మంత్ రెడ్డి, బిచ్కుంద మార్కెట్ కమిటి చైర్మన్ ఖండేరావు పాల్గొన్నారు.

సదాశివనగర్: జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికై సదాశివనగర్ పంచాయతీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, అడ్లూర్ ఎల్లారెడ్డితో పాటు మరో 11 పంచాయతీ సర్పంచ్లకు ఎంపీవో సురేందర్ రెడ్డి అవార్డులు ప్రదానం చేశారు.

పిట్లం: పిట్లం గ్రామ పంచాయతీ నేషనల్ గ్రామ పంచాయతీ అవార్డుకు ఎంపికైనట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. 25న కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా సర్పంచ్ జొన్న విజయ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదగిరిని సన్మానిస్తారని వెల్లడించారు.

భార్య సర్పంచ్.. భర్తకు సన్మానం

నస్రుల్లాబాద్ (బీర్కూర్): ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన 11 మంది సర్పంచ్లను సన్మానించారు. ఇందులో బైరా పూర్గ్రామ సర్పంచ్ అంజమ్మ కార్యక్రమానికి రాక పోవడంతో ఆమె భర్త గుమ్మ లక్ష్మణ్ను అధికారులు సన్మానించడం చర్చనీయాంశమైంది.



నాగిరెడ్డిపేటలో..



పెద్దకొడప్గల్లో..



బీర్కూర్లో..

ఉచితంగా ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ

- 233 మందికి పట్టాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న విప్ గంప గోవర్ధన్

కామారెడ్డి క్రైం: రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ చేసి పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. క్రమబద్ధీకరించిన ఇళ్ల పట్టాలను కలెక్టరేట్లో గురువారం 233 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉండాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. 2020 వరకు ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉన్న నిరుపేదలు క్రమబద్ధీకరణ కోసం ఏప్రిల్ 30లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబుద్దిన్, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు విజయభాస్కర్ గౌడ్, అంజల్ రెడ్డి, రాజు, ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

భూగర్భజలాలు పెంచుకోవాలి



మాట్లాడుతున్న భూగర్భ జల శాఖ అధికారి

పెద్దకొడప్గల్: భూగర్భజలాలు పెంచుకోవాలని జిల్లా భూగర్భ జలశాఖ అధికారి సతీష్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రిలయన్స్ ఫౌండేషన్, భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ భూగర్భ జల దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ వాన కాలంలో పడిన వర్షపు నీటిని భూమిలోకి ఏ విధంగా ఇంకింప జేయాలనే విషయాలపై వివరించారు. చెక్ డ్యాంలు, కంధకాలు, పర్కులేషన్ ట్యాంకులు, బోర్ వెల్ రీచార్జి, వర్షపు నీటిని ఎలా భూమిలోనికి ఇంపిపచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాణి, ఎంపీవో సూర్యకాంత్, రిలయన్స్ ఫౌండేషన్ డీపీవో వీరే శం తదితరులు పాల్గొన్నారు.

శనగలు మొత్తం కొనుగోలు చేస్తాం

నిజాంసాగర్: రైతులు పండించిన శనగను మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేసేలా రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్రెడ్డి, రాష్ట్ర రైతు బంధు అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డిలు సీఎం కేసీఆర్ను ఒప్పించినట్లు జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్సింధే తెలిపారు. రైతులు పండించిన శనగలను పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని వెల్లడించారు.

శనగ రైతుల ఆందోళన


రాజంపేట: ఆర్గొండ సొసైటీ పరిధిలో ఇటీవల మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన కొంత మంది రైతుల శనగ బస్తాలను తిరస్కరించడంతో రైతులు సొసైటీలో నిరసనకు దిగారు. ఈ విషయమై సొసైటీ సీఈవో సాయిలును వివరణ కోరగా మార్క్ఫెడ్ కొనుగోలు చేసిన వాటిలో 223 బస్తాలు గోదాం నుండి తిరస్కరణకు గురైనట్లు తెలిపారు. శనగలు సరిగా లేవనే కారణంతో తిరస్కరించారన్నారు. రైతులపై హమాలీ, రవాణా చార్జీలు పడకుండా సొసైటీ ద్వారా ప్రయోజనం కల్పిస్తామని ఆయన వెల్లడించారు.

నల్లపోచమ్మకు బోనాలు



నాగిరెడ్డిపేట: నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్పేటలో శ్రీ నల్లపోచమ్మ జాతర ఉత్సవాలలో భాగంగా భక్తులు గురువారం బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. మండల కేంద్రంలో నిర్వహించిన బోనాల పండుగకు ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఆంజనేయులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిద్ధయ్య, నాగిరెడ్డిపేట, గోపాల్పేట సర్పంచ్లు సునీతరెడ్డి, వంజరి సునీత, ఏఎంసీ చైర్మన్ నారాయణ ఉన్నారు.

ఎల్లారెడ్డి మండలంలో..



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం, జంగమాయిపల్లి గ్రామాల్లో ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మకు బోనాలు సమర్పించారు. రుద్రారంలో హైదరాబాద్కు చెందిన కళాకారులతో బోనాల పండగను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు సత్తయ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతం

రాజంపేట: విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కమ్మరి నాగరాజు చారి, శ్రీనివాస్, రాము, భూషణం తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా కుస్తీ పోటీలు



నస్రుల్లాబాద్లో కుస్తీ పోటీల్లో మల్ల యోధులు



ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామంలో విజేత..

బాన్సువాడ రూరల్: మండలంలోని తిర్మలాపూర్, తాడ్కోల్ గ్రామాల్లో గురువారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి వచ్చిన మల్లయోధులు పోటీల్లో పాల్గొని విజయం సాధించి నగదు బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్రెడ్డి, సర్పంచ్లు జిన్న రఘురామయ్య, రాజమణిరాజు పాల్గొన్నారు.

లింగంపేట: మండలంలోని ముంబోజీపేట గ్రామంలో టెంకాయ కుస్తీ నుంచి వెండి కడెం కుస్తీ వరకు పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, చంద్రయ్య, గుర్రం కిష్టయ్య, ఎంపీటీసీ సర్వన్, హజీనాయక్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్: మండల కేంద్రంలో నిర్వహించిన కుస్తీ పోటీలు నువ్వా నేనా అనే రీతిలో సాగాయి. విజయం సాధించిన మల్లయోధుడిని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అరిగె సాయిలు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కంది మల్లేష్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని తిమ్మారెడ్డిలో నిర్వహించిన కుస్తీ పోటీల్లో జిల్లా నుంచే కాకుండా సంగారెడ్డి జిల్లాకు చెందిన మల్లయోధులు పాల్గొన్నారు. పోటీలో విజయం సాధించిన సంగారెడ్డి జిల్లా నారాయణ్ఖేడ్కు చెందిన భగవాన్కు సర్పంచ్ మహ్మద్ అబ్దుల్ అలీ వెండి కడియం బహూకరించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నారాగౌడ్, అంజాగౌడ్, గ్రామస్తులు శ్రీనివాస్రెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.

ధరణి టౌన్షిప్లో మౌలిక వసతులు



మాట్లాడుతున్న కలెక్టర్

కామారెడ్డి క్రైం: ధరణి టౌన్షిప్లో మౌలిక వసతుల కల్పనకు అంచనాలను రూపొందించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్లో మున్సిపల్, విద్యుత్, ఆర్అండ్బీ తదితర శాఖల అధికారులతో గురువారం కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్, తాగునీరు, మురుగు కాలువల నిర్మాణం వంటి పనుల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, రాజీవ్ స్వగృహ ఏజీఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం పరిశీలన

కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. గోదాంలో 1,429 బ్యాలెట్ యూనిట్లు, 1,117 కంట్రోల్ యూనిట్లు ఉన్నాయని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఈవీఎం కేంద్రాన్ని ఓపెన్ చేసి ఈవీఎం యంత్రాల పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు శ్రీనివాస్ రెడ్డి, శీను, తహసీల్దార్ వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం



బోర్లం అంగన్వాడీలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం అంగన్వాడీ కేంద్రంలో న్యూట్రిషన్ డే సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణులు సరైన పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీటీసీ శ్రావణి దేవేందర్రెడ్డి అన్నారు. ఐకేపీసీసీ షాదుల్లా, వీవోఏ మల్లీశ్వరి, అంగన్వాడీ టీచర్లు మన్నె పద్మవిఠల్, విజయ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం



పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



లింగంపేట: మండలంలోని జల్దిపల్లిలో ముదిరాజ్ల ఆధ్వర్యంలో పెద్దమ్మ విగ్రహం ప్రతిష్ఠాపన చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు గణపతి పూజ, హోమం నిర్వహించారు.

ఆలయ పునరుద్ధరణ పనులు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పెద్ద బజార్లోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయం పునరుద్ధరణ పనులను ఆలయ పూజారి మధుచారి ప్రారంభించారు. పట్టణానికి చెందిన చీల సురేష్ రూ.5 లక్షలు, టంకరి రాజయ్య, కొమిరిశెట్టి శ్రీనాథ్ రూ. లక్ష చొప్పున, చిట్టిమల శ్రీశైలం రూ.20 వేలు, మోతె చిన్నస్వామి గౌడ్ రూ.21 వేలు, వలపుశెట్టి శ్రీధర్ రూ.51 వేలు, రేణికుంట ప్రవీణ్ రూ.10 వేలు ప్రకారం విరాళాలు అందజేశారు.

ఎడ్ల బండ్ల ప్రదర్శనలు



తాడ్వాయి: మండల కేంద్రంతో పాటు బ్రాహ్మణపల్లి, బ్రహ్మాజివాడి, నందివాడ, చిన్నదేమి తదితర గ్రామాల్లో గ్రామ దేవతలు, హనుమాన్, శివాలయాల చుట్టూ ఎడ్ల బండ్లను ప్రదర్శించారు. ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురవాలని వేడుకున్నట్లు ఆయా గ్రామాలకు చెందిన వారు వెల్లడించారు.

భిక్కనూరు: శ్రీసిద్దరామేశ్వరాలయం చుట్టూ రామేశ్వర్పల్లి, ర్యాగట్లపల్లికి చెందిన రైతులు ఎండ్ల బండ్లను తిప్పారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అందే మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో రామేశ్వర్పల్లి రైతులు, భక్తులకు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

బాన్సువాడ రూరల్: కోనాపూర్ గ్రామంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా నల్లపోచమ్మ జాతర నిర్వహించారు. అందంగా అలంకరించిన ఎడ్లబండ్లతో నల్ల పోచమ్మ గుడిచుట్టు ప్రదక్షిణలు చేశారు.

ఉగాది సంబురాలు



భిక్కనూరు: మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఉగాది సంబురాలు నిర్వహించారు. స్థానిక చైతన్య పాఠశాలలలో ఉగాది పచ్చడిని తయారు చేసి ప్రజలకు పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్య విద్యానికేతన్ కరస్పాండెంట్ బూర్ల రేణుకుమార్, ప్రిన్సిపాల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతం

శ్రీ సిద్దరామేశ్వరాలయంలో వేద పండితులు రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. వ్రతంలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

బాల్య వివాహానికి బ్రేక్

భిక్కనూరు: మండలంలోని లక్ష్మీదేవునిపల్లిలో మైనర్ బాలికకు పెళ్లి చేయాలని నిర్ణయించడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు వివాహాన్ని వాయిదా వేయించారు. 15 ఏళ్ల ఓ బాలికను వాడి గ్రామానికి చెందిన ఓ యువకుడితో గత నెల 15న నిశ్చితార్థం చేసి మే నెలలో పెళ్లి చేయాలని నిర్ణయించారు. సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ పరమేశ్వర్, ఐసీడీఎస్ సిబ్బంది వారి తల్లిదండ్రులతో మాట్లాడి బాలికకు వివాహ వయస్సు వచ్చే వరకు పెళ్లి చేయమని లిఖిత పూర్వకంగా రాయించుకున్నారు.

సంక్షిప్తం

సదాశివనగర్కు చేరిన సంగ్రామ యాత్ర

సదాశివనగర్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ చేపట్టిన పాదయాత్ర గురువారం మండల కేంద్రానికి చేరుకుంది.

రహదారుల కోసం రూ. 429 కోట్లు

మద్నూర్: మద్నూర్, బోధన్ మధ్య నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి రూ.429.28 కోట్ల నిధులకు అనుమతులు లభించడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఉద్యోగార్థులకు ఉచిత భోజనం

కామారెడ్డి క్రైం: గ్రూప్–1 కోసం శిక్షణ పొందుతున్న వారి భోజన వసతి కోసం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కంచర్ల లింగం తన కుమారుడు రఘువరన్ వేతనం నుంచి 75 క్వింటాళ్ల బియ్యాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. అసోసియేషన్ పప్పులు ఇవ్వనున్నట్లు ఆయన కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ చంద్రమోహన్లకు తెలిపారు.

ఎంపీడీవో కార్యాలయంలో వస్తువులు మాయం

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ ఎంపీడీవో కార్యాలయంలోని పలు వస్తువులు మాయం అయ్యాయి.

అంబేడ్కర్ మాల యువజన సంఘం ఎన్నిక

పిట్లం: అంబేడ్కర్ మాల యువజన సంఘం అధ్యక్షుడిగా పత్తి రమేష్, ఉపాధ్యక్షుడిగా పత్తి హరిష్, ప్రధాన కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా సాయిలు ఎంపికయ్యారు.

గుర్తు తెలియని వృద్ధురాలి మృతి

భిక్కనూరు: జంగంపల్లి గ్రామంలోని సాయిబాబా ఆలయం సమీపంలో గుర్తుతెలియని వృద్ధురాలు (75) మృతి చెందినట్లు భిక్కనూరు ఎస్సై ఆనంద్గౌడ్ తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

గాంధారి: మండల కేంద్రానికి చెందిన ఐదుగురు యువకులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు ఏఎస్సై గంగారాం తెలిపారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థి విరాళం

బాన్సువాడ రూరల్: మండలంలోని ఇబ్రాహింపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుని బెంగళూరులో స్థిరపడిన అకుల్వార్ బాలాజీ పాఠశాల అభివృద్ధికి పంపిన రూ.18 వేలును ఆయన మిత్రుడు రాజ్కుమార్ ద్వారా హెచ్ఎం వెంకగౌడ్కు అందజేశారు.

24న కలెక్టరేట్ వద్ద టీటీఎఫ్ నిరసన

బాన్సువాడ టౌన్: పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. బాన్సువాడలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన వెల్లడించారు.

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్కు ఎంపిక

కామారెడ్డి అర్బన్: పెద్ద కొడప్గల్ మండలం వడ్లెం జెడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ధర్మేందర్ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్కు ఎంపిక కావడం పట్ల వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హీరాలాల్, స్వామిగౌడ్లు అభినందించారు.

ఎట్టకేలకు స్పందించారు

రామారెడ్డి: గంగమ్మ వాగుపై ఉన్న బ్రిడ్జికి రక్షణ గోడలు లేక పలువురు ప్రమాదాలకు గురయ్యారు. 'సాక్షి'లో ఆరు నెలల్లో ఆరు మరణాలు అనే శీర్షికన వార్త ప్రచురితం కావడంతో కాంగ్రెస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ మోహన్రెడ్డి, పోసానిపేట సర్పంచ్ మహేందర్రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఆర్అండ్బీ అధికారులు గురువారం అక్కడ మరమ్మతు పనులు చేపట్టారు.